పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యత ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి , సంక్షేమా నికి ప్రాధాన్యత ఇస్తానని ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. ఎస్పీ కార్యాలయంలో శనివారంపోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించుటలో భాగంగా సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రాధాన్య క్రమంలో పంచాయతీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం : సర్పంచ్ లోచల సుజాత

విశాలాంధ్ర-గొలుగొండ: మేజర్ పంచాయితీ ఎయల్ పురం గ్రామంలో ప్రాధాన్యత అనుగుణంగా పంచాయతీ నిధులతో సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ లోచల సుజాత అన్నారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 75శాతం గ్రామ పంచాయతీ 25శాతం మంజూరైన రోడ్లను ఎం జి ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో సిసి రోడ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు . అయితే పంచాయతీ నిధులతో చేపట్టే 25 శాతంతో పంచాయతీ వనరులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అత్యవసరమైన చోట నిర్మాణపు పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని సర్పంచ్ సుజాత తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మామిడి కృష్ణ చింతల బుల్లి ప్రసాద్ వైయస్ సర్పంచ్ కుండల పెద్దబాబులు బర్నికలరమణ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర -పాయకరావుపేట: యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఏర్పాటు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏకగ్రీవంగా జరిగింది. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గంలో పాయకరావుపేట మండల గౌరవ అధ్యక్షులుగా కోడి నానాజీ, అధ్యక్షులుగా కట్టా శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శిగా బి.వి.వి. రమణ, కోశాధికారిగా గర్లంక వెంకట సతీష్, సహధ్యక్షులుగా కట్టా శ్రీను, ఎం.నాగరాజు, జిల్లా కౌన్సిలర్లుగా కే.ఎస్.ఆర్.కే రాజు, జి.వి. గోపాలరావు ,ఎం.రామలక్ష్మి, ఏ. శ్రీనివాసరావు, జె.వి. ఎన్.పి.రాజేష్, గర్లంక వాసు, మండల కార్యదర్శులుగా ఎం.టి. ఫణికుమార్, ఆదినారాయణ, ప్రసాద్, చినబాబు, కోటేశ్వరి, ప్రసునాంబ, సిపిఎస్ కమిటీ కన్వీనర్ గా ఫణీంద్ర కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ కే. గణపతి, కల్చరల్ కమిటీ కన్వీనర్ కేవీవీ రామారావు, ప్రచార కమిటీ కన్వీనర్ డి.ఐజక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

హైందవ శంఖారావం విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-సబ్బవరం: జనవరి 5వ తేదీన విశ్వ హిందూ పరిషత్తు ఆధ్వర్యంలోవిజయవాడలో జరుగు హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కే కోటపాడు ఖండ ఇన్చార్జి కర్రి రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక దుర్గాలమ్మ గుడిలో శనివారం జరిగిన మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో హిందూ బంధువులు అంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు డిసెంబర్ ఒకటో తేదీన మండలాన్ని మూడు ఉప మండలాలుగా విభజించి సబ్బవరం, మల్లునాయుడుపాలెం, పెద్దగొల్లల పాలెం కూడలి లో సమ్మేళనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,అలాగే డిసెంబర్ 11వ తేదీన గీతా జయంతి సందర్భంగా ప్రతి గ్రామ దేవాలయంలోనూ సామూహిక హారతి కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులందరిని రప్పించి, ఈ హిందూ శంఖారావం విషయం అందరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ ప్రభారి ఆదారి గంగాధర్, ఆర్ఎస్ఎస్ ఖండ ప్రచారక్ పోలమరశెట్టి నారాయణ, బాబ్జి, సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ ఏవీ రమణ, సహ కన్వీనర్ దాసరి రాము గత ధర్మ ప్రచారకు రావు పట్నాయక్, నరసింహమూర్తి, అప్పలనాయుడు, పెంటారావు, మండల మహిళా కన్వీనర్ కోటేశ్వరమ్మ, 20 పంచాయతీ నుంచి ధార్మిక జట్ల సభ్యులు హాజరయ్యారు.

దేశ వ్యాప్త ఆందోళనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పరవాడ: రైతు, కార్మికుల సమస్యలను కేంద్రం ప్రభుత్వం పరిష్కరించాలని ఈనెల 26న తలపెట్టిన దేశ వ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. దీనికి సంబంధించి పరవాడ ఫార్మాసిటీలో సిఐటియు ఆధ్వర్యంలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు, కార్మికుల సమస్యలు పట్టడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు తలొగ్గి పనిచేస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం కూడా రాష్ట్రంలో అదే విధానాలు అమలు చేస్తున్నా యన్నారు. సీటు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేల వేతనం అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. రైతు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26వ తేదీన అనకాపల్లి నెహ్రూ చౌక్ వద్ద జరిగే మహాదర్నా కార్యక్రమంలో రైతులు, కార్మికులు, కూలీలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీటు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, నాయకులు గుమ్మాల సింహాచలం, బి.నాగరాజు, పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ఆఫీస్ ను తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

విశాలాంధ్ర-యస్. రాయవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయమును ఉమ్మడి జిల్లా జడ్పీ సీఈవో నారాయణ మూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు .శనివారం సాయంత్రం ఎస్ .రాయవరం లో ఉన్న మండల కార్యాలయం సందర్శించి సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. అనంతరము మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తాగునీరు సరఫరా జిల్లా పరిషత్ ,మండల పరిషత్ నిధుల ద్వారా చేసే అభివృద్ధి కార్యక్రమాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరము కార్యాలయం అంతా తిరిగి సంతృప్తి వ్యక్తం చేశారు. జడ్పీ సీఈవో మొదటిసారిగా మండల కార్యాలయానికి రావడంతో అధికారులు సత్కరించారు. ఇదే మండల కార్యాలయంలో ఎంపీడీవోగా 10 సంవత్సరాల క్రితం పనిచేశానని జడ్పీ సీఈఓ గా సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ మండల పరిషత్ ఏవో రాధా తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 46 పశువులు స్వాధీనం

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో శనివారం వేంపాడు టోల్ ప్లాజా వద్ద రెండు బలోరా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 46 పశువుల స్వాధీనం ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సన్నిబాబు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెండు బలోరా వాహనంలో 46 తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో వేంపాడు టోల్ప్లాజా వద్ద పట్టుకొని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, పశువుల వెటర్నరి వైద్యా పరీక్షలు నిర్వహించి పెనుగొల్లు గ్రామంలో ఉన్న గోశాల వద్ద తరలించినట్లు తెలిపారు. పశువులను అక్రమంగా తరలిస్తున్న బలోరా డ్రైవర్లు, మరో ముగ్గురుపై క్రేస్తు నమోదు, దర్యాప్తు చేసున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించినపుడే అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలంతా తెలిసేలా ప్రచారం చేయాలి

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసి జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 58 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటి వివరాలు ప్రజలకు తెలిసేలా, వినియోగించుకొనేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ తెలిపారు. అనకాపల్లి జిల్లా డెవలప్మెంట్ కో ఆర్డినేషన్, మోనిటరింగ్ కమిటీ (దిశా) సమీక్షా సమావేశం పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిదిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా శాసనసభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్, మండల పరిషత్ అధ్యక్షులు హాజరై కేంద్ర పభుత్వ పథకాలు అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డుమా, గ్రామీణాభివృద్ధి, హౌసింగు, ఆరోగ్య, స్కిల్ డెవలప్మెంటు, లీడ్ బ్యాంకు, విద్య, జాతీయ రహదారులు తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమా వేశా నికి ముఖ్యఅతిధిగా హాజరైన్న శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుదు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేకపథకాలు వివరాలు తెలియక, ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక ప్రజలు లబ్దిపొందలేక పోతున్నారన్నారు. పథకాలను ప్రచారం చేయడంలో అధికారులు విఫలమయ్యారని, కావున అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో ప్రచారం కల్పించాలని తెలిపారు. పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 38 శాఖల ద్వారా 58 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. పథకాలు పూర్తిగా అమలు చేసి, ఎక్కువ మంది లబ్దిదారులకు అందించి అనకాపల్లి జిల్లాను ఆదర్శజిల్లాగా నిలపాలని అధికారులకు తెలిపారు. సమావేశంలో సభ్యులు వివిధ అంశాల గూర్చి చర్చిస్తూ రోడ్డు సదుపాయం లేని ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలన్నారు. నాన్ షెడ్యూలు ఏరియాలో గల గిరిజను లకు కూడా షెడ్యూలు ఏరియాలో వారికి అందజేసే పథకాలు, ప్రయోజనాలు అందేజేసేలా చర్యలకు ప్రతిపాదనలు చేయాలని తెలిపారు. 20 సంవత్సరాల క్రితం వేసిన సిమెంటు రోడ్లు పాడయినాయని, వాటి స్థానంలో కొత్త రోడ్లు మంజూరుకు ప్రతిపాదనలు చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలి అందుకుగాను మండలం నుండి ప్రతి గ్రామంలో కావలసిన మౌళిక సదుపాయాలు ప్రతి పాదనలు పార్లమెంటు సభ్యులకు అందించాలి. ఆయుష్మాన్ భారత్ పథకం పై ప్రచారం చేయాలి. ఆరోగ్యకార్డులు ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలి. అనకాపల్లిలో మార్చినాటికి డయాలసిస్ సెంటరు ఏర్పాటుకు చర్యలు, కిడ్నీ వ్యాదిగ్రస్తులు గల గ్రామాలలో అందుకుగల కారణాలను తెలుసుకోవాలి. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ జె. సుభద్ర, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, చోడవరం శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.రాజు, యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డిసెంబర్ 8న ఉత్తరాంధ్ర మాలల గర్జన ను జయప్రదం చేయాలి

ఆల్ ఇండియా దళిత ఫారం స్టేట్ సెక్రటరీ జగజ్జీవన్ రావ్

విశాలాంధ్ర-సబ్బవరం: ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ డిసెంబర్ 8వ తారీఖున విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రంలో జరగనున్న ఉత్తరాంధ్ర మాలల గర్జన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని ఆల్ ఇండియా దళిత ఫారం స్టేట్ సెక్రటరీ జి జగజ్జీవన్ రావ్ పిలుపునిచ్చారు.ఈ మేరకు శనివారం సబ్బవరం మండలం సాయి నగర్ ఎస్సీ కాలనీలో పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ మచ్చ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ నాయకులతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాలల గర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ విధానంలో మాల, మాదిగలు తో పాటు 55 ఉపకులాల ఐక్యతతో సోదర భావంతో మెలిగే వారమన్నారు. ప్రస్తుతం కొంతమంది స్వార్ధ పూరిత రాజకీయ మతోన్మాదంతో వర్గీకరణ పేరట మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇది ఎంత మాత్రము శ్రేయస్కరం కాదన్నారు. ఈ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిస్తూ రాష్ట్రానికి అప్పగించిన నేపథ్యంలో ప్రజాస్వామ్య శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గానీ సుప్రీంకోర్టు గాని వర్గీకరణ విషయంలో పునరాలాచన చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఇందుకోసం డిసెంబర్ 8వ తారీఖున విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రంలో జరుగునున్న ఉత్తరాంధ్ర మాలల గర్జన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో హాజరై మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు ఊనా వేణు గోపాలరావు, సబ్బవరం గ్రామ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఏఐడిఆర్ఎఫ్ ఉప అధ్యక్షులు కైకాల సనాశిరావు , జిల్లా దళిత సేవాసంఘం అధ్యక్షులు గొల్లవెల్లి ప్రభాకర్రావు, ఆరిపాక సర్పంచ్ పాలిశెట్టి సురేష్ రాజు, సీనియర నాయుమలు ఎన్ కోటేశ్వరరావు, మాలల గర్జన మండల కన్వీనర్ ముదపాక అప్పారావు, ఉప కన్వీనర్ పొట్ల కృష్ణ,జి కోటి ,దొమ్మి ఈశ్వరరావు మరియు రామారావు పాల్గొన్నారు.

గవిరెడ్డికి తగిన ప్రాధాన్యత నివ్వాలి

సీఎంను కోరిన మాడుగుల నియోజకవర్గ కార్యకర్తలు

విశాలాంధ్ర-కే కోటపాడు: గత రెండు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు కు తగిన గుర్తింపు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మాడుగుల నియోజకవర్గంలోని కార్యకర్తలు కోరుతున్నారు. ఇటీవల గత నాలుగు రోజులుగా సోషల్ మీడియాలో గవిరెడ్డికి న్యాయం చేయాలి అంటూ పలువురు కార్యకర్తలు పోస్టులు పెడుతున్నారు. 2009-2014 మధ్య కాలంలో మాడుగుల నియోజకవర్గంలో గవిరెడ్డి రామానాయుడు ఎమ్మెల్యేగా పనిచేశారు. తరువాత వరుసగా రెండుసార్లు బూడి ముత్యాల నాయుడు చేతిలో ఓటమి చవి చూశారు. 2024లో గవిరెడ్డికి టిడిపి టికెట్ నిరాకరించి బండారు సత్యనారాయణమూర్తికి ఇచ్చారు. ఆ ఎన్నికలలో బండారు గెలుపుకు గవిరెడ్డి తీవ్రంగా శ్రమించి భారీ విజయానికి కారుకులయ్యారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఉన్న టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటూ నేనున్నాను అంటూ భరోసా కల్పించారు. పార్టీ అధికారంలో లేని సమయంలో నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో పాదయాత్ర, సైకిల్ యాత్రలు నిర్వహించారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఎనలేనివని ఆయనను పార్టీ గుర్తించాలని కోరుతున్నారు. ఇటీవల ఎన్నో కార్పొరేషన్ పదవులు ఖాళీగా ఉన్న నాయకులకు కట్టబెట్టారు. అప్పుడే వైసిపి నుండి వచ్చిన అనేక మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవించారు. ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్న గవిరెడ్డికి ఏ పదవి ఇవ్వకపోవడం అన్యాయమని కార్యకర్తలు వాపోతున్నారు. ఈ విషయంలో సీనియర్ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు.

గొలుగొండ పీఎస్‌ను సందర్శించిన నర్సీపట్నం డీఎస్పీ

విశాలాంధ్ర-గొలుగొండ: నర్సీపట్నం డివిజన్ డి.ఎస్.పి జి ఆర్ మోహన్ గొలు గొండ పోలీస్‌స్టేషన్ ను ఆకస్మికంగా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న ఫైల్స్ ని పరిశీలించారు అనంతరం గంజాయి నివారణకు చేపట్టే చర్యలు గురించి వివరించారు. గంజాయి రవాణా చేసే వారిపై అరెస్టు గురించి కూడా తెలియజేశారు వివిధ కేసులో స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న వాటిపై విచారణ త్వరగా పూర్తిచేసి చార్జి చెట్లు వేసి కోర్టులో చూపించాలని తెలిపారు. అలాగే స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా మితిమీరును వేగంతో నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని త్రిబుల్ రైడింగ్ దృష్టి సాధించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎస్సై పి రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చయ్య పేటలో 100 కిలోల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పి శ్రావణి ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆవిడ మాట్లాడుతూ మండల కేంద్రంలోని చెరకు కాటా వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా మారుతి షిఫ్ట్ కారును ఆపడంతో డ్రైవర్ కారును చాలా వేగంగా నడిపి తప్పించుకోవడానికి ప్రయత్నించడంతో అడ్డగించిన పోలీసులు వాహనాన్ని అదుపులో తీసుకొని తనిఖీ చేయగా కారు డిక్కీలో మూడు బస్తాలతో సుమారు 100 కేజీల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారని నిందితులు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులని వీరు ఒడిస్సా రాష్ట్రంలోని పాదువా ప్రాంతంలో లక్ష రూపాయలకు ఒక వ్యక్తి వద్ద గంజాయిని కొన్నారని ఇక్కడి నుంచి గంజాయిని తరలించి అక్కడ అమ్మకాలు జరపడానికి తీసుకెళుతున్నారని తెలిపారు గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు గంజాయి రవాణా అరికట్టడంలో సఫలమవుతున్న ఎస్సై శ్రీనివాసరావును, పోలీసు సిబ్బందిని డిఎస్పి శ్రావణి అభినందించారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు

ఎంపీ సీఎం రమేష్

విశాలాంధ్ర-అనకాపల్లి: మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా స్వయం సమృద్ధి సాధించాలని అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీ.ఎం రమేశ్ సూచించారు. శిక్షణ పొందిన 54 మంది మహిళలకు శనివారం అనకాపల్లిలో ఓఎన్జీసీ వారు సి ఎస్ ఆర్ నిధులతో కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీ.ఎం రమేష్ పంపిణీ అనంతరం మాట్లాడుతూ. మహిళల ఆర్థిక అభివృద్ధికి అవసరమైన పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. షేక్ నూర్ భాషా షరీఫ్ అబ్దుల్ కలాం ఎడ్యుకేషన్ సొసైటీ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఓఎన్జిసి ప్రతినిధులు చీఫ్ జనరల్ మేనేజర్ ఆర్ఎస్ రామారావు , డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్యాంనాథ్, కార్పొరేషన్ చైర్మన్లు పీల గోవింద సత్యనారాయణ , మల్ల సురేంద్ర , మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ ,టీడీపీ సీనియర్ నాయకులు దాడి రత్నాకర్ , బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , శ్రీరామ్ మూర్తి , పీవీఎస్ఎన్ రాజు , స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల డిగ్రీ కళాశాలలో యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-మాడుగుల: ప్రపంచ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా శనివారం మాడుగుల డిగ్రీ కళాశాల విద్యార్థులకు పశువుల్లో యాంటిబయోటిక్స్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. చిట్టినాయుడు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లలో యాంటీబయోటిక్స్, ఇతర ఔషధాల వినియోగం పెరిగిపోవడం వలన అత్యవసర పరిస్థితుల్లో అవి పని చేయకుండా పోతున్నాయన్నారు.కాబట్టి సరైన వ్యాధికి సరైన మోతాదులో జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో మాడుగుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సివియస్‌యస్ శాస్త్రి, జీ.జయలక్ష్మీ, డాక్టర్ జె.షర్మిల, అధ్యాపకులు పాల్గొన్నారు.

అవినీతి సప్త సముద్రాలు దాటించింది జగనే...

బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర-అనకాపల్లి: అన్యాయం, ఆశ్రిత పక్షపాతం, అవకాశవాదం, అధికార దాహం, అహంకారం,జగన్ రెడ్డికి పంచప్రాణాలు, అవినీతి ఆరో ప్రాణం ఆయన అవినీతి రాష్ట్ర ప్రజలపై అప్పుల భారం పెరిగిందని, రాష్ట్రం పరువు మర్యాదలు, సప్త సముద్రాలు దాటిపోయిందని, జనం పొట్ట కొట్టితన కడుపు నింపుకోవడంలో ఆరితేరిన జగన్ అంతు పంతులేని అక్రమార్జన తో యావత్ భారతదేశానికి తలవంపులు తీసుకొచ్చారని మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి అవినీతిని ఎండగట్టారు. విద్యుత్ ఒప్పందాల మధ్యన 1750 కోట్లు మేసిన జగన్ లంచావతారం విశ్వరూపాన్ని అమెరికా దర్యాప్తు సంస్థ వెలుగులోకి తెచ్చిందని అవినీతి గడ్డిమేసి అధిక ధరలకు ఆదాని కరెంటు కొనుగోలుకు సై అన్న జగన్ రెడ్డి మూలంగా ప్రజలపై పడిన అదనపు భారం అక్షరాల లక్ష పదివేల కోట్లు అని ఇప్పటికే జగన్ రెడ్డి అవినీతి వల్ల విద్యుత్ వినియోగదారులపై తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచారని నాగ జగదీష్ అన్నారు. ఆర్థిక నేరాలకు బ్రాండ్ అంబాసిడర్ గా పేరు మోసిన జగన్ రెడ్డి మీద 11 సిబిఐ కేసులు 9 ఈడీ కేసులు ఉన్నాయని మరో 31 కేసులు కోర్టులో ఉన్నాయని, 43 వేల కోట్లు అక్రమార్జన పోగేసారని, దర్యాప్తు సంస్థలే నిగ్గు తేల్చేయని, సామాన్యులకు బెయిల్ మీద బయట కొంతకాలమే ఉండగలుగుతారని అదే జగన్ రెడ్డి 11 సంవత్సరాల నుండి బెయిల్ పైన ఉంటూ కోర్టుకి హాజరు కాకుండా బయట తిరుగుతున్నారని, ఇదే కోట్లు విషయంలో సామాన్యులకు రెండు వాయిదాలకు హాజరు కాకపోతే నాన్ బెయిల్ బుల్ వారంటీ ఇస్తున్నారని, జగన్ రెడ్డి చట్టాలను చుట్టాలుగా మార్చుకొని ఇంకెన్నాళ్లు తప్పించుకుని తిరుగుతారో, ప్రస్తుత పరిణామాలు దృష్ట్యా వైసీపీకి భవిష్యత్తు లేదని, వైసీపీకి సానుభూతిపరులుగా ఉన్న కొద్దిమందికి ఎఫ్ బి ఐ కేసుతో ఆశలు వదులుకుంటున్నారని నాగ జగదీష్ జోష్యం చెప్పారు.

జాతీయస్థాయిలో ఏటీఎల్ మారతాన్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-సబ్బవరం: జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏటీఎల్ మారతాన్ లో సబ్బవరం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులు జె.సందీప్, జి. గుణశేఖర్ మరియు ఎం. అశోక్ లు ఎంపిక అయ్యి ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ ఎస్. రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 22 వరకు జరిగిన ఐదు రోజుల కార్యక్రమంలో జే. సందీప్, జి. గుణశేఖర్ పాల్గొన్నారు అక్కడ డిజైన్ ది యంగ్ మార్కెటింగ్ ఐ డి ఆర్ స్కిల్స్, ప్రోడక్ట్ డిజైన్ స్కిల్స్ ను నేర్చుకున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ టి రాంబాబులను ప్రిన్సిపాల్ ఎస్ రామకృష్ణ లను జిల్లా సమన్వయ అధికారి శ్రీమతి ఎస్ రూపవతి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యారావు, పాఠశాల సిబ్బంది సిబ్బంది ,పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తులు, ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-నక్కపల్లి: ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అప్రమత్తం ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్.డి.ఆర్.ఎఫ్) 10వ బెటాలియన్ టీం కమాండర్ వై. సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రకృతి విపత్తులు, ప్రమాదాలపై 10వ ఎన్.డి.ఆర్.ఎఫ్. బెలియాన్ కమాండెంట్ వివిఎస్ ప్రసన్నకుమార్, జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఈ నెలా 11 నుండి 27వ తేది వరకు కోస్తా తీర ప్రాంత మండలాలలో పరిధిలో యున్న గ్రామాలు, పాఠశాలలు, పరిశ్రమలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, విపత్తు నివారణ, నిర్వహణపై చేయకూడనవి, ఉరుములు, మెరుపు, దుమ్ము వడగండ్ల, వానాలు, కుంభవృష్టి, బలమైన గాలులు, వీచినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రమాదంలో జరిగినప్పుడు ఎలా కాపాడటం, సిపిఆర్, తదితర అంశాలపై శిక్షణ కల్పించి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరసింహమూర్తి, టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

రాచపల్లిలో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మాకవరపాలెం: కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యా శాఖ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు నవంబరు 15 నుండి 25వ తేదీ వరకు భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలను నిర్వహించవలసి ఉన్నది.అని ఎంఈఓ మూర్తి అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల రాచపల్లిలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మూర్తి పాల్గొని భగవాన్ బిర్సా ముండా ను ఆదర్శం గా తీసుకోవాలన్నారు. దేశంలో ఉన్న వివిధ సంస్కృతులను, ఆచారాలను, సంప్రదాయాలను, ఆహారపు అలవాట్లను తెలుసుకొని.. అన్నింటిని గౌరవించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. స్వాతంత్రోద్యమ కాలంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి గిరిజనుల హక్కుల సాధనకు అనేకత్యాగాలు చేసి జైలు పాలు అయినప్పటికీ నిరంతరం పోరాడిన బిర్సా ముండాను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా వేషధారణ వేసిన విద్యార్థి కె. వరుణ్ కుమార్ ను బహుమతి ఇచ్చి అభినందించారు.అనంతరం గిరిజన నృత్య సంస్కృతికి చెందిన థింసా నృత్యాన్ని బాలికలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోలెం పద్మావతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర-నాతవరం: శనివారం ఉదయం తాండవ జంక్షన్ వద్ద నాతవరం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని విచారించగా వారి వద్ద ఉన్న బ్యాగుల్లో 14 కేజీల గంజాయి పట్టుబడింది. అక్రమంగా ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించడమైనది. ఇందులో ఒకరు గెమ్మల రమేష్ అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎ .రాజేష్, కన్య రాజ్, తమిళనాడు ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది అని నాతవరం సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ భీమరాజు తెలిపారు.

భరిణికాన కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా,గండి బాబ్జి

విశాలాంధ్ర-సబ్బవరం: అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి, టిడిపి సీనియర్ నాయకులు భరణికాన సాయినాథ రావు (బాబురావు) చిన్న కుమారుడు గురువారం మృతి చెందాడు. ఈ మేరకు శనివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీని వాసరావు, ఎపి కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జిలు శనివారం భరినికాన సాయినాథ రావు ఇంటికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ పరామర్శించిన వారిలో సబ్బవరం సిఐ పిన్నింటి రమణ, మాజీ ఎంపిపి గండి దేముడు, పల్లా తాతారావు, పడాల వెంకటరమణ, కొరుపోలు గోవింద, కూటమి నేతలు, కార్యకర్తలు

ఉపమాక స్వామి వారిని దర్శించుకున్న మేలుకోట జీయర్ స్వామి

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారిని కర్ణాటక రాష్ట్రం మేల్కోటకు చెందిన శ్రీ త్రిదండి శఠగోపముని చిన్న రామానుజ జీయర్ స్వామి వారు శనివారం సందర్శించారు. మేల్కోటలో ప్రసిద్ధ ఆశ్రమానికి ఉత్తరాధికారిగా ఇటీవల సన్యాసాశ్రమం స్వీకరించిన శ్రీ త్రిదండి శఠగోపముని చిన్న రామానుజ జీయర్ స్వామి వారికి పూర్వాశ్రమంలో ఉపమాక శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం తో ఉన్న అనుబంధం కారణంగా శనివారం ప్రత్యేకంగా స్వామివారిని దర్శించారు. ఈ సందర్భంగా ఉపమాక దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు పీసపాటి వెంకట శేషాచార్యులు వల్లకిలో భగవద్ రామానుజుల వారిని, మనవాళ్ళ మహామునులను, శఠారిలను పల్లకీలో వేంచేపు చేసి సాంప్రదాయ మర్యాదలతో ప్రత్యేకంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులు ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద ప్రత్యేక అర్చనది కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద స్వామివారి శేష వస్త్రములు తీర్థప్రసాదములను ప్రధాన అర్చకుడు వరప్రసాద్ ఆచార్యులు వీరికి అందజేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారి యొక్క విశేషాలను భగవంతుని భక్తులు ఎలా దర్శించాలనే విషయంపై జియ్యర్ స్వామి అనుగ్రహభాషణం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు శ్రీవైష్ణవ భక్త బృందానికి చెందిన నందూరి వెంకట రాజగోపాల్ ఆచార్యులు, నున్న సుభాష్, ఉపమాక పవన్ కుమార్ ఆచార్యులు పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

సోలార్ ద్వారా విద్యుత్ ఆదా..

విశాలాంధ్ర-కె కోటపాడు : ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా ప్రతి ఒక్కరు సోలార్ వినియోగించుకోవాలని ఎంపీడీవో సాంబశివరావు అన్నారు. మండల కేంద్రం రెల్లి వీధిలో కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఉచిత సోలార్ పథకం పై అవగాహన కలిగించారు. దళిత కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సంత బయలు వద్ద స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. మీ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం శెట్టి భవాని విద్యుత్ ఎఇ చంద్రశేఖర్ గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ యూటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-సబ్బవరం: యూటిఏఫ్ మండల శాఖ అధ్యక్షులుగా బి. నాగరాజు ,ప్రధాన కార్యదర్శుల గా కొరుపోలు వెంకట రమణ ఎన్నికయ్యారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టి.ఎఫ్) సబ్బవరం మండల శాఖ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు వీ.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అధ్యయనం, "అధ్యాపనం- సామాజిక- స్పృహ" లక్ష్యాల గా నిరంతరం కృషి చేస్తూన్న యూటిఎఫ్ పోరాటాల ఉపాధ్యాయ లోకానికి దిక్సూచి గా నిలుస్తున్నామన్నారు. ఈనెల 24 వ తేదిన అనకాపల్లి లో జరుగుతున్న జిల్లా స్వర్ణోత్సవ మహాసభలని ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సబ్బవరం మండల-యూ టి ఎఫ్ నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు గా పి.తమ్మారావు, అధ్యక్షులుగా బి.నాగరాజు ,సహాధ్యక్షులుగా యు.స్వర్ణలత ,ప్రధాన కార్యదర్శిగా కొరుపోలు వెంకట రమణ, ట్రెజరర్గా ఎస్.కె. అజారుద్దిన్. ఉపాధ్యక్షులుగా త్రివేణి, కార్యదర్శులుగా కె.భాస్కరరావు, భీమేశ్వరి దేవి. .వేంకట రెడ్డి, ఆశాజ్యోతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ ఎన్నిక పరిశీలకుల గా జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్. భాస్కరరావు ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగిందన్నారు.

గుంటపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

విశాలాంధ్ర -పాయకరావుపేట: మండలంలోని గుంటపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గెద్దం బుజ్జి మాట్లాడుతూ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి కేంద్రానికి మరమ్మత్తులు, కల్వర్టులు, సిసి రోడ్లు, డ్రైన్లు తదితర పలు అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గెద్దం కన్నబాబు, పల్లి దుర్గారావు, కే. దొరబాబు, ఎస్. సూరిబాబు, గణేష్, కే. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శులతో సమావేశం

విశాలాంధ్ర -పాయకరావుపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జయ ప్రకాశరావు, ఈవోపీఆర్డి సిహెచ్.చంద్రశేఖర రావు మాట్లాడుతూ స్వర్ణ పంచాయితీ, పీఎం విశ్వకర్మ, పి.జి.ఆర్. ఎస్.పెండింగ్, క్లాప్ మిత్రల జీతాలు, ఇంటింటి సర్వే తదితర అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం పాయకరావుపేట, మండలంలో సత్యవరం గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమం నిర్వహించారు. అలాగే సత్యవరం గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.

సత్య సాయి జయంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణి

భారీ అన్న సమరాధన

విశాలాంధ్ర-గొలుగొండ: సత్య సాయి బాబా పుట్టినరోజు వేడుకలను పరిష్కరించుకొని ఏ ఎల్ పురం గ్రామంలోనిరుపేదలు 60 మందికి గొలుగొండ మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. శనివారం స్థానిక రామాలయం వద్ద దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు ఇలాంటి సేవా గుణం గల కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. ఇలాంటి వారిని మరికొందరు స్ఫూర్తిగా తీసుకొని మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. అనంతరం భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం చేపట్టడంతో ఏ ఎల్ పురం గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి యొక్క ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ప్రతినిధులు అనేకమంది పాల్గొన్నారు.

ఘనంగా అన్న సమారాధన

విశాలాంధ్ర -పాయకరావుపేట: పట్టణంలోని బృందావనం కాలనీలో దుర్గాలమ్మ చెట్టు వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలు కాలనీల నుంచి వచ్చిన సుమారు 8 వేల మంది భక్తులు అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు ఆచంట దొర, యాళ్ళ సురేష్, యాళ్ల సన్నబాబు, జగతా శ్రీను, జగ్గన్న దొర, దేవు వినోద్, కేశనకుర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ దూళి

విశాలాంధ్ర-రాంబిల్లి : ఏపీ ప్రభుత్వ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన రాష్ట్ర టిడిపి కార్యదర్శి దూళి రంగనాయకులు శనివారం నాడు నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను ఆయన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా నియమితులైన యాదవ కార్పొరేషన్ సభ్యులు రాష్ట్ర యాదవుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు.అనంతరం యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ రంగ నాయకులు మాట్లాడుతూ నియామక బాధ్యతలు స్వీకరించిన వెంటనే రజకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులతో కలిసి పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శిలుగా మద్దిల నానాజీ, సుభాషిణిదేవి

విశాలంధ్ర-అచ్యుతాపురం : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండలశాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులుగా మద్దిల నానాజీ , కాకిలేటి సుభాషిణిదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అచ్యుతాపురం నందు యుటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశమునకు హాజరైన జిల్లా అధ్యక్షులు వి శ్రీలక్ష్మి ఉపాధ్యాయుల సమస్యలుపై మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల పనివేళలు మార్పు చేయడానికి ప్రయత్నం చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అనంతరం మండల నూతన కార్యవర్గం ఏర్పాటులో భాగంగా ఎన్నికల అధికారిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి జి చిన్నబ్బాయి సమక్షంలో యుటీఎఫ్ మండలశాఖ గౌరవ అధ్యక్షులుగా కొంకి మహిమరావు , అధ్యక్షులుగా మద్దిల నానాజీ , ప్రధాన కార్యదర్శిగా కాకిలేటి సుభాషిణిదేవి, సహాధ్యక్షులు ఆర్ రవికుమార్, మాత సూర్యలక్ష్మి, సిపిఎస్ కన్వీనర్గా ఈ అరుణకుమారి లను ఇతర కార్యవర్గమును ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యల పరిస్కారం కొరకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, జీఎస్ ప్రకాష్, వి జాషువా, ఎస్ కళ్యాణ్రావు, కె మురళీకృష్ణ, నీరజ, పారిజాతం , ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాలు శిబిరం పై పోలీసులు దాడ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని పెద గొల్లలపాలెం పంచాయితీ శివారు అమరపిని వానిపాలెం గ్రామంలో ఓ మామిడితోటలో కోడిపందాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు స్థానిక సి ఐ పిన్నింటి రమణ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పందాలు శిబిరం పై దాడి చేసి రెండు కోడి పుంజులు, 1200 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో కొండా పెంటయ్య, ఎ. బొర్రయ్య, వెదుళ్ల నరవ కు చెందిన ఎం. సాయి కిరణ్, కుర్మన్నపాలెం కు చెందిన కె . సూర్యప్రకాష్,పెద గంట్యాడ కు చెందిన కె. గిరిబాబు లు ఉన్నారు.

కృష్ణ దేవి పేట అటవీ కార్యాలయం పరిధిలో నర్సరీలు ఏర్పాటు

సబ్‌డిఎఫ్ఓ సునీల్ కుమార్

విశాలాంధ్ర-గొలుగొండ: కృష్ణ దేవి పేట అటవీ రేంజ్ కార్యాలయం పరిధిలో గొలుగొండ ,కృష్ణ దేవి పేట ప్రాంతంలో సుమారు 70వేల నర్సరీ మొక్కలను ఏర్పాటు చేసి రైతులతోపాటు అటవీ సంపద అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు నర్సీపట్నం ఇంచార్జ్ సబ్ డి ఎఫ్ ఓ సునీల్ కుమార్ అన్నారు. శనివారం కృష్ణ దేవి పేట రేంజ్ కార్యాలయాన్ని సబ్ డీఎఫ్ఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే వివిధ రకాల జాతుల మొక్కలు నర్సరీల ఏర్పాటు చేయడం జరుగుతుందని అని తెలిపారు. అదే విధంగా అటవీ ప్రాంతాల్లో కూడా విలువైన కలప జాతులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు. బ్రిటిష్ కాలం నాటి కృష్ణదేవి పేట రేంజ్ కార్యాలయం అయినందున నూతన కార్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణానికి 50 లక్షల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణదేవి పేట రేంజ్ అధికారి శ్రీనివాసరావు, డిప్యూటీ రేంజ్ అధికారి సత్యనారాయణ, గార్డ్ ఎరుకులమ్మ పాల్గొన్నారు.

పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్యం నిర్వహణపై ఎంపీడీవో ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. చోడవరం చీడికాడ రోడ్డు, పూర్ణ థియేటర్ తదితర ప్రాంతాల్లో పంచాయతీ సిబ్బంది, ఎంపీడీవో పర్యటించి పారిశుధ్యం పర్యవేక్షించారు. కాలవుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ప్రజారోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో కోరారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యక్తిగత జీవనం ఆరోగ్యకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాశమ్మ, సర్పంచ్ బండి శ్రీను, ఈఓపిఆర్డి ఓ. మహేష్, పంచాయతీ కార్యదర్శి కె.నారాయణ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన వైభవ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు

విశాలాంధ్ర-యస్. రాయవరం : మండల కేంద్రం రాయవరం గ్రామంలో వైభవ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఘనంగా ముగిశాయి. గత మూడు రోజులుగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించగా శనివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చక్రస్నానం కార్యక్రమం జరిపించారు.

భారీ అన్న సమారాధన:కళ్యాణోత్సవంలో భాగంగా ఆఖరి రోజు కావడంతో భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా భరతనాట్యం కార్యక్రమం ఏర్పాటు చేయగా పిల్లలు నాట్యమును వేసి భక్తులను ఆకట్టుకున్నారు స్వామివారిని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు మాజీ జెడ్పిటిసి చిక్కాల రామారావు పలువురు ప్రజాప్రతి నిధులు నాయకులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బొలిశెట్టి గోవిందరావు శారద కుమారి తదితరులు పాల్గొన్నారు.